క్లుప్తంగా

రేపు సినీ సంగీత విభావరి

ఖమ్మంగాంధీచౌక్: నగరంలోని భక్త రామదాసు కళాక్షేత్రంలో సోమవారం సాయంత్రం 5 గంటలకు సినీ సంగీత కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు నిర్వాహకులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. స్వర సుధ మ్యూజిక్ అసోసియేషన్ మూడు దశాబ్దాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సందర్భంగా సినీ సంగీత విభావరిని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పద్మశ్రీ ఘంటసాల వెంకటేశ్వరరావు, పద్మ విభూషణ్ ఎస్పీ బాల సుబ్రమణ్యం పాడిన అలనాటి మధుర గీతాలను ప్రముఖ గాయనీ, గాయకులు ఆలపిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నృత్య ప్రదర్శనలు, మృదంగ లయ విన్యాసాలు ఉంటాయని, కళాకారులు, కళాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని తెలిపారు.

గుంటుమల్లన్న ఆలయంలో శాంతి కల్యాణం



ఖమ్మంగాంధీచౌక్: ఖమ్మం నగరంలోని శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ గుంటు మల్లేశ్వర స్వామి దేవస్థానంలో కార్తీక మాస మహోత్సవాల్లో భాగంగా శనివారం కార్తీక శుద్ధ షష్టి సందర్భంగా శ్రీ వల్లీదేవసేన సమేత సుబ్రమణ్యేశ్వర స్వామి శాంతి కల్యాణం నిర్వహించారు. దేవస్థానం ముఖ్య కార్య నిర్వహణాధికారి చుండూరు రామకోటేశ్వరరావు పర్యవేక్షణలో అర్చకులు దాములూరి వీరభద్రరావు, దాములూరి కృష్ణశర్మలు సాంప్రదాయ పద్ధతిలో కల్యాణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

పండ్లు పంపిణీ

ఖమ్మంవైద్యవిభాగం: చేతన ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు వెనిగళ్ల రవి కుమార్ జన్మదినం సందర్భంగా శనివారం జిల్లా ప్రధానాస్పత్రిలోని రోగులకు పండ్లు, అన్నం సేవ ఫౌండేషన్‌లో భోజనాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఖమ్మం ప్రభుత్వాస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్‌కుమార్, ఆర్ఎంఓ బి. శ్రీనివాసరావు ఫౌండేషన్ చేసిన సేవలను కొనియాడారు. ఫౌండేషన్ సభ్యులు డాక్టర్ గోపగాని సురేందర్, ముత్తినేని సురేష్, చంద్రకాని నవీన్, మాదినేని నరసింహారావు, షేక్ రషీద్, ఆరోగ్య శ్రీ ప్రతినిధి రమ పాల్గొన్నారు.

నగరంలో సినిమాలు

తిరుమల	టైగర్ -3
వినోద	భగవంత్ కేసరి
సాయిరాం	సప్త సాగరాలు దాటి
ఆదిత్య	మా ఊరి పొలిమేర 2
శ్రీనివాస	జిగర్‌తండా డబుల్ ఎక్స్
సుందర్	స్పార్క్

- ఖమ్మం గాంధీచౌక్

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	34	బచ్చలికూర	3
వంకాయ	36		10
బెండకాయ	40	పాలకూర	3
పచ్చిమిర్చి	34		20
కాకర	30	చుక్కకూర	3
బోడ కాకర	100		20
బీర	46	తోటకూర	3
దొండ	30		10
పొట్లకాయ	30	గోంగూర	2
చిక్కుడు	56		10
గోరుచిక్కుడు	36	మెంతికూర	2
క్యాబేజీ	18		10
క్యాలీఫ్లవర్	20	కొత్తిమీర	1
ఆలుగడ్డ	26		30
చామగడ్డ	40	పుదీన	1
క్యారెట్	46		20
క్యాప్సికం	40	-ఖమ్మం వ్యవసాయం	

ప్రలోభాలకు లొంగొద్దు..



ఓటరు స్లిప్పుల పంపిణీని తనిఖీ చేస్తున్న తుషార్ కాంత మహంతి

ఖమ్మంరూరల్: ఓటరు సమాచార స్లిప్పులు వంద శాతం పంపిణీ చేయాలని ఖమ్మం, పాలేరు నియోజకవర్గాల ఎన్నికల సాధారణ పరిశీలకులు తుషార్ కాంత మహంతి తెలిపారు. శనివారం మండలంలోని ఏదులాపురం, చిన్నవెంకటగిరి, పెదవెంకటగిరి, తెల్దారుపల్లి, గుదిమళ్ల గ్రామాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించిన పరిశీలకులు ఓటరు స్లిప్పుల పంపిణీని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పరిశీలకులు మాట్లాడుతూ... ఓటు హక్కును డబ్బు, మద్యం లాంటి ప్రలోభాలకు లొంగకుండా నైతికతతో వినియోగించుకోవాలని అవగాహన కల్పించారు. సీ విజిల్ యాప్ గురించి తెలుపుతూ ఎక్కడైనా డబ్బు పంపిణీ జరిగినా, ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా ప్రవర్తించినా ఎలా ఫిర్యాదు చేయాలో ఓటర్లకు వివరించారు. పోలింగ్ కేంద్రాలను పరిశీలించి కేంద్రాల్లో కనీస మౌళిక సదుపాయాల కల్పించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఓ రాజేశ్వరి, తహసీల్దార్ రామకృష్ణ, అధికారులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో సమస్యలు ఉండొద్దు

- పీఆర్ డీఈఈ వేణుగోపాల్

నేలకొండపల్లి: ఈ నెల 30న జరగనున్న పోలింగ్ కు కేంద్రాల వద్ద ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూడాలని పంచాయతీరాజ్ డీఈఈ వేణుగోపాల్ ఆదేశించారు. మండలంలోని గువ్వలగూడెం లో శనివారం పోలింగ్ కేంద్రాన్ని సందర్శించారు. కేంద్రంలో సమస్యలు లేకుండా పలు సూచనలు, సలహాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... పోలింగ్ రోజున ఓటర్ల కు చిన్న సమస్య కూడ లేకుండా మిగిలిన పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు. పనుల పట్ల నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. కనీస సౌకర్యాల కల్పనపై అప్రమతంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ ఓంప్రకాష్, ఎంపీడీఓ కె.జమలారెడ్డి, సెక్టోరియల్ అధికారి అరుణ, పంచాయతీరాజ్ ఏఈ ప్రసాద్, ట్రాన్స్ కో ఏఈ కె.రామారావు, పంచాయతీ కార్యదర్శి బైరం దినేష్‌కుమార్ పాల్గొన్నారు.

నేను అభివృద్ధి కాముకుడిని

- ఖమ్మంను మహానగరంగా తీర్చిదిద్దుతాం..
- ప్రచారంలో బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి పువ్వాడ



రఘునాథపాలెం: మాట్లాడుతున్న పువ్వాడ అజయ్‌కుమార్



ఖమ్మంఅర్బన్: ప్రచారం చేస్తున్న పువ్వాడ కుటుంబసభ్యులు

ఖమ్మంమయూరిసెంటర్: తాను అభివృద్ధి కాముకుడినని, ఐదేళ్ల మంత్రిగా ఉన్న సమయంలో ఇంతటి అభివృద్ధి జరిగిందని, ఖమ్మం మొత్తాన్ని మహానగరంగా ప్రణాళికలు చేసి అభివృద్ధి చేయగలిగానని బీఆర్ఎస్ ఖమ్మం అభ్యర్థి, మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం నగరంలోని సలే డివిజన్లలో రోడ్‌షో నిర్వహించి ప్రజలను ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో ఈ ప్రాంతం అభివృద్ధికి ఆమడదూరంలో ఉండేదని, సీసీ రోడ్లు, డ్రెయిన్లు, నల్లా కనెక్షన్లు ఉండేవి కావని, కరెంట్ సమస్య ఉండేదన్నారు. ఇంటింటికి నల్లా ఇచ్చామని, లో వోల్టేజీ సమస్యను అధిగమించామన్నారు. కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేస్తున్న అభ్యర్థి ఖమ్మంను కానీ శ్రీనివాస నగర్ వైపునకు కానీ కన్నెత్తి చూడలేదన్నారు. సత్తుపల్లిలో ఓడిపోతే ఖమ్మం, ఖమ్మంలో ఓడిపోతే పాలేరు, పాలేరులో ఓడిపోతే ఖమ్మం వచ్చాడని చెప్పారు.

రఘునాథపాలెంకు నువ్వు చేసిందేంటి..?

రఘునాథపాలెం: 'రఘునాథపాలెం మండలానికి ఏంచేశారని కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావును బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్ ప్రశ్నించారు. రఘునాథపాలెం బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలోనే ఏర్పాటు చేసి అభివృద్ధితో జిల్లాలోనే నంబర్‌వన్‌గా ఉంచామన్నారు. మండలంలోని రఘునాథపాలెం, చిమ్మపుడి గ్రామాల్లో రోడ్ షో ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. తుమ్మల మంత్రిగా ఉన్నప్పుడు చిమ్మపుడి రోడ్డు డబుల్ రోడ్డు కాలేదని తను మంత్రి అయిన తరువాత రోడ్డు వేశామన్నారు. ఈప్రచారంలో జెడ్పీటీసీ ప్రియాంక,వైస్ ఎంపీపీ గుత్తా రవి, సర్పంచ్ గొర్రె క్రిష్ణవేణి, మద్దినేని వెంకటరమణ, కుర్రా భాస్కర రావు, శ్రీనివాసరావు, దొంతు సత్యనారాయణ, డిసిసిబి చైర్మన్ కురాకుల నాగభూషణం, బాలు,కుందే సాహెబ్, నంద్యా నాయక్, జగ్యా, మంగ్య నాయక్, బోడా కృష్ణ, రాం చంద్రు వీరన్న, నాగరాజు, మండల అధ్యక్షుడు వీరు నాయక్, కుర్రా భాస్కర్ రావు, పోటు శేఖర్ తదితరులు ఉన్నారు

పువ్వాడ కుటుంబసభ్యుల ప్రచారం...

ఖమ్మంఅర్బన్: బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్ విజయాన్ని కాంక్షిస్తూ తన వదిన మమత సంస్థల కార్యదర్శి పువ్వాడ జయశ్రీ, కోడలు సాయిశిరిణి నగరంలో ప్రచారం చేశారు. నగర మహిళా అధ్యక్షురాలు తన్నీరు శోభారాణి, నాయకురాలు జయ, బానోతు ప్రమీల, రుక్మిణీ, జయారెడ్డి, నాగరాజు, నరసింహారావు, కృష్ణారావు, గోగుల వీరయ్య, రమణ, లక్ష్మణ్, కృష్ణ, రవి, ఉదయ్, పృథ్వీ, విజయ్, విశాల్, మాధవ్, ఫహీమ్, నవీన్ ఉన్నారు.

పోటీ చేసినంత కాలం నేనే ఎమ్మెల్యే..



కూసుమంచి: మాట్లాడుతున్న ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి



ఖమ్మంరూరల్: ప్రచారం చేస్తున్న కందాళ విజయమ్మ

- ఓటు అడిగే హక్కు నాకే ఉంది
- బీఆర్ఎస్ పాలేరు అభ్యర్థి కందాళ

కూసుమంచి: తాను పాలేరు నియోజకవర్గంలో ఎన్ని సార్లు పోటీ చేస్తే అన్ని సార్లు నాదే విజయమని, పాలేరు ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి కందాళ ఉపేందర్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని పలు గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇప్పటి కాంగ్రెస్ కల్తీ అయిందని, అలాంటి కల్తీ నాయకుల మాటలు నమ్మి ఓటు వేసి మోస పోవద్దన్నారు. తాను ఎమ్మెల్యేగా పార్టీలకతీతంగా అందరికీ సాయం చేశానని, తాను లోకల్‌బిడ్డను కాబట్టి తనకే ఓటు వేయాలన్నారు. చివరకు కాంగ్రెస్ వాళ్లను కూడా ఓటు అడిగే హక్కు తనకే ఉందన్నారు.త నపై పోటీ చేస్తున్న పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఐదేళ్లు ఎంపీగా చేసినా ఏ నాడు ఏ గ్రామం తిరగలేదని, ఏ అభివృద్ధి పనులు చేపట్టలేదని, ఆయన ఓట్ల కోసమే వస్తారు తప్పా ప్రజల్లో ఉండరన్నారు. తనని గెలిపిస్తేనే పాలేరు ప్రజలకు మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బాణోత్ చంద్రావతి, జడ్పీటీసీ సభ్యురాలు ఇంటూరి బేబీ, ఎంపీపీ బాణోత్ శ్రీనివాస్ నాయక్, డీసీసీబీ డైరక్టర్ ఇంటూరి శేఖర్, ఆత్మా కమిటీ చైర్మన్ రామసహాయం బాలకృష్ణారెడ్డి, రైతుబంధు కన్వీనర్ బాణోత్ రాంకుమార్,బీఆర్ఎస్ మండల అధ్యక్షులు వేముల వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక

నేలకొండపల్లి: మండలం లోని చెరువుమాధారంలో వివిధ పార్టీలకు చెందిన 20 కుటుంబాలు శనివారం పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ లో చేరారు. వీరికి కండువా కప్పి సాదరంగా అహ్వానించారు. పార్టీ విజయం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.

విజయమ్మ విస్తృత ప్రచారం.

ఖమ్మంరూరల్: మండలంలోని చింతపల్లి, శ్రీనగర్ కాలనీలలో కందాళ ఉపేందర్‌రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ ఆయన సతీమణి విజయమ్మ ప్రచారం నిర్వహించారు. పాలేరులోని ప్రజలు ఎవరూ ఆపదలో వచ్చి అడిగినా తనవంతు సాయం చేసిన ఎమ్మెల్యేను ఆశీర్వదించాలన్నారు.

స్వేచ్ఛగా ఓటుహక్కు వినియోగించుకోవాలి

నేలకొండపల్లి: ప్రజలు తమ ఓటు హక్కును నిర్భయంగా, స్వేచ్ఛగా వినియోగించుకోవాలని కూసుమంచి సీఐ జితేందర్ సూచించారు. మండలంలోని చెరువుమాధారం లో శనివారం పోలీసులు కవాత్ నిర్వహించారు. గ్రామంలో పుర వీధుల వెంట కవాత్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...ఓటర్లు ప్రలోభాలకు గురి కాకుండా ఓటు హక్కు ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా సహకరించాలని కోరారు. ఎస్సై బీ.సతీష్ తదితరులు పాల్గొన్నారు.



కవాత్ నిర్వహిస్తున్న పోలీసులు

మంచుకొండలో ఒలంపియాడ్ పరీక్ష

రఘునాథపాలెం: మండలంలోని మంచుకొండలో ఒక ప్రవేటు పాఠశాలలో శనివారం శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఒలంపియాడ్ పరీక్ష నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ పరీక్షకు ఏన్కూర్, రఘునాథపాలెం, కామేపల్లి మండలాల నుండి వివిధ పాఠశాలలకు చెందిన సుమారు 685 మంది పాల్గొన్నారని సంస్థ జిల్లా కో ఆర్డినేటర్ దాసరి రమేష్ తెలిపారు. పరీక్ష కేంద్రాన్ని కరెస్పాండంట్ వెంకమరాజు, దయానంద్, వెంకటేశ్వరరావు సందర్శించి పరీక్ష విధానాన్ని పరిశీలించారు. ఎస్ఆర్ఎఫ్ సంస్థ వారు పరీక్షను అత్యాధునిక పద్ధతిలో ఓఎమ్ఆర్ పద్ధతిలో నిర్వహించినట్లు తెలిపారు.

'బీఆర్ఎస్‌కు విధానం లేదు'

ఖమ్మంవన్‌టౌన్: బీఆర్ఎస్ పార్టీకి స్పష్టమైన విధానం లేకపోగా, రైతుబంధు సమితిలో నియమించిన వారిని ఉత్సవ విగ్రహాలుగా మార్చారని రైతుబంధు సమితి మాజీ జిల్లా కన్వీనర్, కాంగ్రెస్ నాయకుడు నల్లమల వెంకటేశ్వరరావు అన్నారు. ఖమ్మంలో శనివారం ఆయన విలేకరలతో మాట్లాడుతూ రైతుబంధు సమితి రైతులు, రాష్ట్ర ప్రభుత్వానికి వారధిలా ఉండాల్సి ఉండగా అలా జరగలేదని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక చట్టాలు చేసినప్పుడు తాను పంజాబ్ రైతులతో కలిసి ఉద్యమించానని తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నగర అధ్యక్షుడు మహ్మద్ జావీద్, నాయకులు యేర్నేని రామారావు, మేకల మల్లిబాబు యాదవ్, పోట్ల వీరేందర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రచారాలు.. సమావేశాలు..

ఖమ్మంరూరల్/తిరుమలాయపాలెం: పేద ప్రజల తరపున మాట్లాడే వారిని చట్టసభల్లోకి పంపించాలని పాలేరు సీపీఎం అభ్యర్థి తమ్మినేని. వీరభద్రం అన్నారు. శనివారం ఖమ్మంరూరల్, తిరుమలాయపాలెం మండలాల్లోని గ్రామాల్లో ప్రచార సభల్లో తమ్మినేని మాట్లాడారు. వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ కార్యదర్శి బి.వెంకట్, నాయకులు బండి రమేష్, మండల కార్యదర్శి కొమ్ము శ్రీను, అంగిరేకుల నరసయ్య, నాగేశ్వరరావు, వేగినాటి వెంకట్రావు,సురేష్, రమేష్, వెంకన్న మహేందర్, ఉపేందర్, దామోదర్ రెడ్డి, రవి పాల్గొన్నారు.

కామేపల్లి: ఇల్లెందు సీపీఎం ఎమ్మెల్యే అభ్యర్థి దుగ్గి కృష్ణ మండలంలోని గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, నాగభూషణం, అంబటి శ్రీనివాస రెడ్డి, గుండా వెంకటరెడ్డి, కాటేనేని కృష్ణమూర్తి, బాదావత్ శ్రీను, ఉపేందర్, వెంకన్న పాల్గొన్నారు.

ఖమ్మంమయూరిసెంటర్: కార్మిక హక్కుల పక్షపాతి యర్రా శ్రీకాంత్‌కు ఓటేసి గెలిపించాలని సీఐటీయూ ఆలిండియా ఉపాధ్యక్షుడు యం.సాయిబాబా పిలుపునిచ్చారు. సీపీఎం అభ్యర్థి యర్రా శ్రీకాంత్ విజయాన్ని కాంక్షిస్తూ శనివారం త్రీటౌన్‌లో సాయిబాబా కోల్డ్ స్టోరేజీలో సీపీఎం త్రీటౌన్ కమిటీ ఆధ్వర్యంలో భూక్యా శ్రీను అధ్యక్షతన సభ నిర్వహించారు. సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై. విక్రమ్, నాయకులు, యర్రా.శ్రీనివాసరావు, బండారు రమేష్, తుడుం ప్రవీణ్, వజినేపల్లి శ్రీనివాసరావు, బండారు యాకయ్య, వెంకట్రావు పాల్గొన్నారు.

రఘునాథపాలెం: మతోన్మాద ఫాసిస్ట్ విధానం అమలు చేస్తున్న బీజేపీని, దానికి సహకరిస్తున్న బీఆర్ఎస్ పార్టీని ఓడించాలని సీపీఐఎంఎల్ ప్రజాపంథా డివిజన్ కార్యదర్శి ఝాన్సీ మండలం చింతగుర్తి గ్రామంలో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పిలుపునిచ్చారు. మండల కార్యదర్శి కేలోతు లక్ష్మణ్, నాయకులు మేక రామనాథం, జరపలదేవుల, ధరవత లక్ష్మణ్, లింగన్న బోయిన నాగేశ్వరరావు, ప్రేమ్‌సింగ్, మదర్ సాహెబ్, ఆడేంపు సత్యం , నరసయ్య, భూక్య శంకర్, పీఓడబ్ల్యూ ఖమ్మం డివిజన్ కార్యదర్శి ఇస్లావత్ స్వాతి పాల్గొన్నారు.

ఖమ్మం మామిళ్లగూడెం: సామాజిక న్యాయం బహుజన్ ముక్తి పార్టీ(బీఎంపీ)తోనే సాధ్యమని ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజేష్ నాయక్, తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు కుమరం బుచ్చయ్య అన్నారు. శనివారం ఖమ్మంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ప్రజాసంఘాల ఐక్యవేదిక కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడగా ఖమ్మం అభ్యర్థి షేక్ నజీమా, భద్రూనాయక్, ఉపేంద్రబాయి, రవీంద్రనాయక్, నరేంద్ర, ప్రసాద్, వీరన్న నాయక్, సతీష్‌నాయక్, శ్రీనివాస్‌నాయక్ పాల్గొన్నారు.

ఖమ్మం మామిళ్లగూడెం: తెలంగాణ దోచుకుంటున్న వారిని పాతరవేయాలని తెలంగాణ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల సోమయ్య అన్నారు. శనివారం ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఉద్యమకారులతో కలిసి మాట్లాడారు. త్యాగం తెలంగాణ ప్రజలది, భోగం కేసీఆర్‌ది అన్నారు. జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, వెంకట్, నారాయణ, పుల్లయ్య, సత్యనారాయణ, రాములు, సంగయ్య, లక్ష్మీనారాయణ, ముత్తయ్య, భువనగిరి, నరసింహరావు ఉన్నారు.

ఆరుగ్యారంటీలతో వెలుగులు

- ముస్లింలు, ఆర్ఎంపీలకు గుర్తింపు ఇచ్చింది వైఎస్సార్
- కాంగ్రెస్ పాలేరు అభ్యర్థి పొంగులేటి



నేలకొండపల్లి: ఆత్మీయ సమ్మేళనం లో మాట్లాడుతున్న పొంగులేటి శ్రీనివాసరెడ్డి



తిరుమలాయపాలెం: ప్రచారం చేస్తున్న ప్రసాదరెడ్డి

నేలకొండపల్లి: ముస్లింలు కాంగ్రెస్ పక్షపాతులని పాలేరు కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మండల కేంద్రంలో ముస్లిం మైనార్టీల ఆధ్వర్యంలో శనివారం రాత్రి ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన జరిగిన సభలో మాట్లాడారు... ముస్లింలకు రిజర్వేషన్ కల్పించి, గ్రామీణ వైద్యులకు తగిన గుర్తింపు కల్పించింది మహానేత వైఎస్సార్ అన్నారు. ముస్లింలు కాంగ్రెస్ పక్షపాతి అన్నారు. కానీ నేటి కేసీఆర్‌కు మాత్రం ముస్లింల పట్ల చిత్తశుద్ధి లేదని అన్నారు. ప్రతీ పంచాయతీలో ఖబరస్తాన్‌కు ప్రహరీలు వీలైతే ప్రభుత్వం ద్వారా లేకుంటే తన సొంత ఖర్చులతో నిర్మిస్తానన్నారు. అనంతరం ముస్లింలు ఘనంగా సన్మానించారు. మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఖాజామియా అధ్యక్షత వహించారు. టీపీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు, ధరవాత్ రామూర్తి నాయక్, హుస్సేన్, ముస్తాఫా, సుభాన్, నాయకులు బచ్చలకూరి నాగరాజు, జెర్రిపోతుల సత్యనారాయణ, కడియాల నరేష్ పాల్గొన్నారు.

రఘునాథపాలెం: కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ప్రకటించిన విధంగా ఆరు పథకాలను అమలు చేయడం ద్వారా పేదల కుటుంబాల్లో వెలుగులు రాబోతున్నాయని మాజీ ఎంపీ పాలేరు కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ మంత్రి ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావులు పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని రాంక్యాతండా తదితర గ్రామాల్లో శనివారం రాత్రి రోడ్‌షో ప్రచారం సాగించారు. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మానుకొండ రాధాకిషోర్, ఎంపీపీ గౌరీ, తారాబాయి ఉన్నారు.

తిరుమలాయపాలెం: పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ మండలంలోని పలు గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు పొంగులేటి ప్రసాదరెడ్డి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. జెడ్పీటీసీ బెల్లం శ్రీనివాస్, ఎంపీపీ మంగీలాల్ ఐఎన్‌టీయూసీ జిల్లా బాధ్యులు కొత్తా సీతారాములు, నాయకులు చావా శివరామకృష్ణ, అరవిందరెడ్డి, కొప్పుల అశోక్, సీపీఐ నాయకులు రామకృష్ణ పాల్గొన్నారు.

ఖమ్మంరూరల్: మండలంలోని వెంకటగిరి, ఇందిరమ్మ కాలనీ, సాయిగణేష్‌నగర్‌లకు చెందిన 50 కుటంబాలు పొంగులేటి ప్రసాద్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరాయి. కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గెలుపునకు ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఏఐవైఎఫ్ నియోజకవర్గ ప్రదాన కార్యదర్శి మామిండ్ల శ్రీనాథ్‌రెడ్డి, నాయకులు మల్లెబోయిన. ఉపేందర్, దండి. రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నియామకం



షేక్ రహీంపాషా



సిద్దుబాషా

ఖమ్మం మామిళ్లగూడెం: తెలంగాణ రాష్ట్ర నూర్‌బాష్, దూదేకుల(బీసీ) ముస్లీం మైనార్టీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా షేక్ రహీంపాషా, ప్రధాన కార్యదర్శిగా షేక్‌సిద్దూ బాషాతో పాటు నగర కమిటీలను రాష్ట్ర అధ్యక్షుడు షేక్ సయ్యద్‌బాషా ప్రకటించారు. శనివారం ఖమ్మంలోని పెన్షనర్స్ భవన్‌లో జరిగిన సమావేశంలో నియామక పత్రాలు అందజేశారు. జిల్లా అధికార ప్రతినిధిగా షేక్ చిన్న ఖాసిం, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా షేక్ అలీ, సహాయ కార్యదర్శులుగా సాహెబ్‌హుస్సైన్, సైదులు, ఉపాధ్యక్షులుగా ఖాజా, అలీ, షేక్‌ఘనీ, నగర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా దర్గాబాషా, అధికార ప్రతినిధిగా నాగుల్‌మీరా, ప్రధాన కార్యదర్శులుగా సైదా హుస్సైన్, దర్గాబీ, సహాయ కార్యదర్శిగా మౌలానా సాహెబ్, మహిళా అధ్యక్షురాలిగా మీరాబీలను నియమించారు.

అమరుల స్ఫూర్తితో ముందుకుసాగాలి

ఖమ్మంఅర్బన్: యాదవ అమర జవాన్ల త్యాగాల స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని అఖిల భారత యాదవ మహాసభ అధ్యక్షుడు చిలకల వెంకటనరసయ్య యాదవ్, మహాసభ యువత జిల్లా అధ్యక్షుడు చిత్తారు సింహాద్రి యాదవ్ అన్నారు. 1962 నవంబర్ 18న చైనీయులు భారత్‌లోకి చేసిన అక్రమ చొరబాటును సాహసోపేతంగా తిప్పి కొట్టి అమరులైన 114 మంది యాదవ్ అమర జవాన్లకు శనివారం నగరంలోని రోటరీనగర్‌లో జిల్లా కార్యాలయంలో జరిగిన రే జంగ్లా డే ను జవాన్ల చిత్రపటంకు పూలు వేసి నివాళులర్పించారు. నాయకులు మేకల మల్లిబాబు, దుబాకుల వెంకటేశ్వర్లు, చేతుల నాగేశ్వరరావు, వాకధాని కోటేశ్వరరావు, పాదిల సతీష్, బండారు ప్రభాకర్, పాదిల భూపతి, కనక బండి విజయలక్ష్మి, రేఖా మురళి, ఇమ్మడి రామారావు, రాగం బాబు, పంపు మురళి పాల్గొన్నారు.

ఒక్క రేషన్‌కార్డూ ఇవ్వలే...

ఖమ్మంవన్‌టౌన్: బీఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిదేళ్లగా పేదవారికి ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు యడ్లపల్లి సంతోష్ అన్నారు. శనివారం జిల్లా కాంగ్రెస్ ఆఫీస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం 20 లక్షల రేషన్ కార్డులను తొలగించిందన్నారు. లక్షకు పైగా అసంఘటిత కార్మికుల, వలసదారుల కార్డులను తొలగించారన్నారు. రాష్ట్ర మీడియా ఇన్‌చార్జ్ అనిల్‌కుమార్, జిల్లా సోషల్ మీడియా ఇన్‌చార్జ్ నాయుడు ఉన్నారు.

ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయండి

ఖమ్మం రాపర్తినగర్: ఈ నెల 22న ఎస్ఆర్ కన్వెన్షన్ హాల్లో నియోజకవర్గ స్థాయి ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ తెలిపారు. శనివారం తుమ్మల క్యాంపు ఆఫీస్‌లో కరపత్రాల్ని ఆవిష్కరించారు. అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర కార్యదర్శి మచ్చ శ్రీనివాసరావు, టీపీసీసీ మెంబర్ పుచ్చకాయల వీరభద్రం, కార్పొరేటర్లు మలీదు జగన్, మలీదు వెంకటేశ్వర్లు, చేతుల నాగేశ్వరరావు, పెద్ద పాపారావు, బమ్మిడి శ్రీనివాస్, మారుతి బీరేష్, ఉపేందర్, రవి, సీతారాములు, నరసింహారావు, దాసరి శివ, జోనబోయిన పాపయ్య, ఆదినారాయణ, గుంటి వెంకన్న, బొలిగొర్ల తిరుమలరావు, భూపతి, పల్లెబోయిన శ్రీనివాసరావు, బట్ట కోటయ్య, సుధాకర్, ఏరె మల్లేశం, రఘురాం, తదితరులు పాల్గొన్నారు.

మాది సంక్షేమం.. వారిది సంక్షోభం

- ఇల్లెందు బీఆర్ఎస్ అభ్యర్థి హరిప్రియ



కామేపల్లి : ప్రచారంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి హరిప్రియ

కామేపల్లి: సీఎం కేసీఆర్ హయాంలో సంక్షేమ పాలన కొనసాగుతుండగా.. ప్రతిపక్షాలు సంక్షోభం సృష్టించేందుకు కుట్ర పన్నారని ఇల్లెందు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బానోత్ హరిప్రియ నాయక్ విమర్శించారు. కామేపల్లి మండలంలోని పలు గ్రామాల్లో శనివారం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఆమె కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని తనను మరోమారు కోరారు. కేసీఆర్ ఆశీస్సులు, ప్రజలు బలంతో ఇంకోసారి విజయం సాధిస్తానని తెలి పారు. నియోజకవర్గంలో దశాబ్దాలుగా తిష్ట వేసి ఉన్న సమస్యల పరిష్కారానికి భారీగా నిధులు మంజూరు చేయించానని తెలిపారు. కరోనా కష్టకాలంలో ముఖం చాటేసిన నాయకులు ఇప్పుడు ఓట్ల కోసం గ్రామాల బాట పట్టారని విమర్శించారు. గ్లోబల్ ప్రచారం చేస్తూ మొసలి కన్నీరు కారుస్తున్న కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మొద్దని హరిప్రియ కోరారు. అనంతరం జాస్తిపల్లిలో వివిధ పార్టీలకు చెందిన సుమారు 50 కుటుంబాలు హరిప్రియ సమక్షాన బీఆర్ఎస్‌లో చేరగా, పింజరమడుగులో లిఫ్ట్ ఇరిగేషన్ సమస్యను పరిష్కరించాలని రైతులు కోరారు. ఈ ప్రచారంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ధనియాకుల హన్మంతరావు, ఎంపీపీ బానోత్ సునీతతో పాటు గుగులోత్ సునీత, మల్లెంపాటి నర్సింహారావు, గుగులోత్ దేవి, అచ్చమ్మ, కేశోత్ భాస్కర్‌నాయక్, నూతలపాటి మధు, గుజ్జర్లపూడి సతీష్, సత్యం, శెట్టి శ్రీని వాసరావు, సంతోషరావు, పుచ్చకాయల బాబు, గుగులోత్ సుందర్, కీసర విష్ణువర్ధన్‌రెడ్డి, వడియాల కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.